క్లుప్తంగా

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక



బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

పెద్దశంకరంపేట(మెదక్): స్థానిక సంస్కార్ విద్యాలయానికి చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక య్యారని కరెస్పాండెంట్ సీతారామారావు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లా అబాకస్, వేదిక్ మ్యాథ్స్ పోటీలలో తమ విద్యార్థులు ప్రతిభ చూపా రన్నారు. నాలుగో తరగతి విద్యార్థి కౌశిక్ మొదటి స్థానం, 7వ తరగతి విద్యార్థి రాగం సుదీక్ష రెండో స్థానంలో నిలిచారన్నారు. వారిని ప్రిన్సిపాల్ వసంతలక్ష్మి, లావణ్య, ఉపాధ్యా యులు అభినందించారు.

మదర్సాలో ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ముస్లింలు

నిజాంపేట(మెదక్): స్థానిక మదర్సాలో ఉత్సా హంగా ముస్లింల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. జనాబ్ అన్వర్ సాహెబ్ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన ఈ కార్య క్రమంలో భాగంగా మదర్సాలో చదువుకున్న వారంతా కలుసుకున్నారు. సయ్యద్ అక్బర్ మాట్లాడుతూ విద్య ద్వారా ఉన్నత శిఖరాలకు అధిరోహించాలన్నారు. అనంతరం కత్నీ నభూవత్ ట్రస్ట్ 16వ వార్షికోత్సవ పోస్టర్‌ను ఆవిష్క రించారు. 16న కామారెడ్డిలో జరిగే 16వ వార్షికోత్సవంలో ముస్లింలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో తహిముద్దీన్, ఖాజా, షరీఫ్, తల అబూబకర్, జాబీర్ ఖాసీం, అబ్దుల్, సలాం, అబ్దుల్ వహీనుద్దీన్, మహ మ్మద్ అమర్, మహమ్మద్ ఇసాక్ తదితరులు పాల్గొన్నారు.

కష్టపడితేనే బంగారు భవిష్యత్తు



విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన

పెద్దశంకరంపేట(మెదక్): విద్యార్థులు కష్టపడి తేనే బంగారు భవిష్యత్తు ఉంటుందని పేట ఎస్ఐ.బాలరాజు అన్నారు. సోమవారం స్థానిక మోడల్‌స్కూల్‌లో ఎస్ఎస్‌సీ, ఇంటర్ విద్యార్థు లకు జరిగిన వీడ్కోలు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లా డుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖ రాలు అందుకోవాలన్నారు. విద్యార్థులు నిర్వ హించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విఠల్‌నాయక్, ఉపాధ్యాయులు సుయోధ న్‌రావు, భారతి, ఆనంద్, రాజేశ్, సంధ్య, సాయిలు, మురళి, యోగిత తదితరులున్నారు.

బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శుల నియామకం



సమావేశంలో మాట్లాడుతున్న గడ్డం శ్రీనివాస్

మెదక్: బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులుగా ముగ్గురిని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీని వాస్ ఎంపిక చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ చిమ్మనమైన శ్రీనివాస్, ఎం ఎల్ఎన్ రెడ్డి, గోడ రాజేందర్‌లను నియమించి నట్లు చెప్పారు. దేశం కోసం ధర్మం కోసం పని చేస్తున్న నరేంద్ర మోదీని మూడోసారి ప్రధాన మంత్రిగా చేయాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో నాయకులు పంజా విజయ్‌కుమార్, మురళీయాదవ్, సిద్ధరా ములు, ముక్క సుధాకర్, సంఘసాని సురేశ్, రామాయంపేట మండల ఇన్‌చార్జి తీగల శ్రీని వాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఖాళీల భర్తీకి గడువు పొడిగింపు

మెదక్ కలెక్టరేట్: జిల్లాలోని మైనార్టీ గురుకుల పాఠశాలల్లో ఈ విద్యా సంవత్సరానికి మిగిలిన ఖాళీల భర్తీకి ప్రభుత్వం గడువు పొడిగించి నట్లు జిల్లా మైనార్టీ అభివృద్ధి అధికారి జెమ్లా నాయక్ సోమవారం ఒక ప్రకటనలో తెలి పారు. జిల్లాలోని గురుకుల పాఠశాలలో 5, 6, 7, 8వ తరగతులు, జూనియర్ కళాశాలల్లోని ఫస్ట్ ఇయర్‌లో ఖాళీల భర్తీకి ఈనెల 15 వరకు గడువు పెంచినట్లు పేర్కొన్నారు. మరింత సమాచారం కోసం 040–23437909 నం బర్‌కు ఫోన్‌చేసి సంప్రదించాలని కోరారు.

తవ్వకాలు.. మృత్యు ఘంటికలు

చెరువులు, కుంటల్లో తవ్వకాలు

- నిబంధనలకు పాతర
- ప్రమాదకరంగా మారిన గోతులు



మట్టి తవ్వకంతో ఏర్పడ్డ పెద్దపాటి గొయ్యి

మట్టి అక్రమార్కులు తమ ఇష్టానుసారం జరుపుతున్న తవ్వకాలు మృత్యు ఘంటికలుగా మారాయి. ఆ గోతులు అభం శుభం ఎరుగని చిన్నారుల పాలిట శాపాలవుతున్నాయి.

కొల్చారం(నర్సాపూర్): మండల వ్యాప్తంగా చెరు వులు, కుంటల్లో అక్రమ మట్టి తవ్వకాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. అక్రమార్కులు తమ ఇష్టానుసారం తవ్వేస్తున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తు న్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా.. నిబం ధనలను తుంగలో తొక్కుతూ మట్టిని తరలించి పలువురు అమ్మకాలు జరుపుకుంటున్నారని వాపో తున్నారు. చాలా చోట్ల దాదాపు 12 ఫీట్ల లోతు వరకు మట్టిని తవ్వేశారు. దీంతో పెద్దపెద్ద గోతులు ఏర్పడ్డాయి.

చట్టానికి విరుద్ధంగా..

ఎలాంటి అనుమతులు లేకుండా చెరువులు, కుం టల్లో మట్టిని తవ్వడం వాల్టా చట్టానికి పూర్తి విరు ద్ధం. తప్పనిసరి పరిస్థితుల్లో మట్టి తీయాలన్నా మైనింగ్, ఇరిగేషన్ అనుమతి తప్పనిసరి. ఆపై అధి కారుల పర్యవేక్షణ కూడా ఉండాలి. ఇవేవీ మండ లంలో కానరావడం లేదని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు.

ప్రమాదాల బారిన చిన్నారులు..

తవ్వకాల వల్ల ఏర్పడిన పెద్దపెద్ద గోతులు ప్రమా దాలకు కారణాలవుతున్నాయి. మండలంలో అలాంటి గోతుల్లో పడి ప్రాణాలు పోగొట్టుకున్న వారిలో చిన్నారులు, పెద్దలుకూడా ఉన్నారు. గతం లో మండల పరిధిలోని సంఘమయ్యపేట, కొంగో లులో పిల్లలు ఆడుకోడానికి వెళ్లి ప్రమాదవశాత్తు పడి మరణించారు. అంతేకాదు అక్రమ మట్టి తవ్వకాల వల్ల ప్రభుత్వ ఆదాయానికి గండి పడు తోంది. ఆ సమాచారాన్ని ఉన్నతాధికారులకు చేరవే యడంలో గ్రామస్థాయి పర్యవేక్షణ లోపం కూడా మట్టి తవ్వకాలకు కారణంగా ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మట్టి తవ్వకాలు నిషేధించాలి



చెరువులు, కుంటల్లో అక్రమ మట్టి తవ్వకాలను నిషే ధించాలి. సొంత అవసరాలుకు కొందరు, వ్యాపారం కోసం మరికొందరు తమ ఇష్టానుసారం మట్టిని తోడే స్తున్నారు. ఈ గోతుల్లో పడి ఇప్పటికే చాలామంది చనిపోయారు. అధికా రులు తవ్వకాలపై చర్యలు తీసుకోవాలి. – దేవరాజ్, కోనాపూర్

కఠిన చర్యలు తప్పవు

అక్రమ మట్టి తవ్వకాలపై ఇరిగేషన్ అధికారులతో చర్చించి ప్రత్యేక చర్యలు తీసుకుంటాం. ఎట్టి పరిస్థితులలోను మట్టి తవ్వ కాలు చేపట్టవద్దు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.

– గఫూర్‌మియా, తహసీల్దార్ కొల్చారం



ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సీఐ రేణుక

ప్రజల భద్రత కోసమే పోలీసులు

- మైనర్లకు వాహనాలు ఇస్తే చర్యలు
- అల్లాదుర్గం సీఐ రేణుక

రేగోడ్(మెదక్): మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అల్లాదుర్గం సీఐ రేణుక హెచ్చరించారు. రేగోడ్‌లో సోమవారం రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహించారు. సిబ్బందితో కలిసి ఆమె బైక్ ర్యాలీ చేపట్టారు. అనంతరం ఆటో డ్రైవర్లు, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సం దర్భంగా మాట్లాడుతూ.. బెల్టు దుకాణాలు నిర్వహి స్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే పరిమి తికి మించి ఆటోల్లో ప్రయాణికులను ఎక్కించుకో వద్దని, వాహనదారులు తమ వెంట అన్ని ధ్రువప త్రాలను ఉంచుకోవాలని సూచించారు. ప్రజల భద్రత కోసమే పోలీసులు ఉన్నారన్నారు. పోలీసు లను గౌరవిస్తూ.. తమ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఐ రాజ య్య, ఏఎస్ఐ మల్లయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు సహకరించాలి

చిన్నశంకరంపేట(మెదక్): రోడ్డు ప్రమాదాల నివార ణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పోలీస్ మేలు కొలుపు కళాబృందం నాయకుడు సురేందర్ కోరా రు. సోమవారం నార్సింగి మండలంలోని శేరిపల్లి జెడ్పీపాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్య క్రమం నిర్వహించారు. రోడ్డు భద్రత చర్యలతో పాటు లవ్ అఫైర్స్, సైబర్ నేరాలు, బాల్య వివా హాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాస్, పోలీసు మేలుకొలుపు బృందం సభ్యులు జనార్దన్, ఇసాక్, విఠల్ తదితరులు పాల్గొన్నారు.



శేరిపల్లిలో అవగాహన కల్పిస్తున్న పోలీసులు

మురుగునీటితో వరి పంటకు నష్టం

ఏఈఓ రాజశేఖర్‌గౌడ్



వరి కంకిని పరిశీలిస్తున్న ఏఈఓ రాజశేఖర్‌గౌడ్

కౌడిపల్లి(నర్సాపూర్): వరి పొలంలో మురుగు నీరు నిలిచిపోకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని ఏఈఓ రాజశేఖర్‌గౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం సదాశివపల్లిలో పొలాలను పరిశీలించి, పంటలో సల్ఫైడ్ ఇంజూరిని గుర్తించారు. మురుగునీరు నిలువ ఉండడం, సల్ఫర్ సంబంధిత రసాయనాలు అధికంగా ఉండడంతో సల్ఫైడ్ ఇంజూరి అవుతుంద న్నారు. దీంతో మొక్క చనిపోయి రైతులకు నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు. సూక్ష్మపోషకాలు వాడినప్పటికీ మొక్క ఎదుగుదల ఉండదని, నివా రణ కోసం పొలాన్ని ఆరబెట్టి కిలో 19:19:19, 500 గ్రాముల కాపర్ ఆక్సిక్లోరైడ్, 250 గ్రాముల ఫార్ములా4 కలిపి స్ప్రే చేయాలని సూచించారు. శాశ్వత పరిష్కారం కోసం పంట సాగుచేసే ముం దు పచ్చిరొట్ట జనుము, జీలుగ పంటలు సాగుచేసి నేలలో కలియదున్నాలని చెప్పారు.

వైభవంగా మల్లన్న ఉత్సవాలు

- ఆలయ ఆవరణలో భక్తుల సందడి
- ప్రత్యేక పూజలు చేసిన నేతలు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని బూరుగడ్డలో మల్లికార్జునస్వామి జాతర ఘనంగా జరుగుతోం ది. ఉత్సవాలలో భాగంగా సోమవారం ఆలయం వద్ద భక్తుల సందడి నెలకొంది. అగ్నిగుండాలకు ప్రత్యేక పూజలు చేసి బోనాలు తీసి మొక్కులు తీర్చుకున్నారు. ఒగ్గుపూజారి శేఖర్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా నర్సాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ మురళీ ధర్‌యాదవ్, ఎంపీపీ రాజునాయక్, బీఆర్ఎస్ మం డల అధ్యక్షుడు సార రామాగౌడ్, అమర్‌సింగ్ తది తరులు మల్లికార్జునస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంజమ్మ, ఉపసర్పంచ్ రేణుక, యాదవ సంఘం సభ్యులు కొమురయ్య, మల్లేశం, శేఖులు తది తరులు పాల్గొన్నారు.



అగ్నిగుండాలవద్ద పూజలు చేస్తున్న భక్తులు

రివ్యూలతో పాఠశాలలు మూత

- అధికారులు ఆలోచించాలి
- ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



వెంకటేశం

వెల్దుర్తి(తూప్రాన్): ఎఫ్ఎల్ఎన్, ఉన్నత పాఠశా లల్లో ఉన్నతి అమలుపై నిర్వహిస్తున్న రివ్యూ సమా వేశాలతో ఉపయోగాలేమిటో అధికారులు పునరా లోచించాలని ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశం కోరారు. వెల్దుర్తిలో ఆయన సోమవారం మాట్లాడుతూ.. ప్రతి నెల మొదటి వారంలో కాం ప్లెక్స్ సమావేశాలు నిర్వహిస్తుంటారని, అందులో ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు తాము బోధిస్తున్న అం శాలపై సమీక్ష చేస్తుంటార న్నారు. ఒక వారం వ్యవధిలో మళ్లీ రివ్యూలు చేయడంలో ఏం ప్రయోజనం ఉందో ఆలోచించాలన్నారు. ఈ రివ్యూ మీటింగ్‌ల వల్ల ఆ రో జు ఏకోపాధ్యాయ పాఠశాలలు మూతబడతాయ న్నారు. అదేవిధంగా త్వరలో జరగనున్న ఎంపీ, సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని నోటిఫికేషన్ వెలువడకముందే పెండింగ్ డీఏ, బకా యిలు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని కోరారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



శేఖర్(ఫైల్)

కౌడిపల్లి(నర్సాపూర్): గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఓ వ్యక్తి మృతి చెందినట్లు ఏఎస్ఐ విఠల్ సోమ వారం తెలిపారు. కా మారెడ్డి జిల్లా ఎల్లారె డ్డికి చెందిన కమ్మరి శేఖర్(30) కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్ చింతల్‌కు వలస వచ్చాడు. డిసెంబర్ 30న గ్రామంలో భూమి రిజిస్ట్రేషన్ ఉందని వెళ్లాడు. అదే రోజు రాత్రి కౌడిపల్లి మండలం మహ్మద్‌నగర్ వద్ద జరిగిన బైక్ ఢీకొట్టిన ప్రమాదంలో గాయ పడ్డాడు. దీంతో పోలీసులు నర్సాపూర్ ఆసుప త్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం గాంధీ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించా రు. ఆయన కుటుంబ సభ్యులు 9న గాంధీ ఆసుపత్రిలో బాధితుడిని గుర్తించారు. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు.

విద్యుత్ షాక్‌కు గురై..



కృష్ణ మృతదేహం

చేగుంట(తూప్రాన్): విద్యుత్ షాక్‌కు గురై చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన ఘ టన ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్ఐ హరీశ్ తెలిపిన వివరాల ప్రకారం నార్సింగి గ్రామానికి చెం దిన దాయం కృష్ణ(51) చిన్నశివునూర్ శివా రులోని సబ్ స్టేషన్ పరిధిలో లైన్‌మెన్‌గా పని చేస్తున్నాడు. ఆదివారం గ్రామ శివారులోని ఓ పరిశ్రమలో ట్రాన్స్‌ఫార్మర్ ఫ్యూజ్ వేస్తుండగా విద్యుత్ షాక్‌కు గురైన కృష్ణ కిందపడిపో యాడు. కృష్ణను చేగుంటలోని ప్రైవేటు ఆస్ప త్రికి అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం హైదరాబాదుకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కృష్ణ మృతి చెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేత

చేగుంట(తూప్రాన్): స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠ శాల విద్యార్థులకు సోమవారం యూత్ నాయకులు డిష్‌రాజు విద్యాసామగ్రిని అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని సూచించారు. ప్రధానోపాధ్యాయురాలు నీరజ మాట్లాడుతూ విద్యార్థులకు దాతల సహకారం ఎంతో అవసరమ న్నారు. కార్యక్రమంలో అన్నంరవి, పుల్లబోయిన రవి, రాకేశ్, దుర్గా ప్రసాద్, సాయి, ప్రవీణ్, ఉపాధ్యాయులు లక్ష్మణ్, వెంకటేశ్, సుధాకర్‌రెడ్డి, రాథోడ్, చక్రధర్‌శర్మ తదితరులు పాల్గొనారు.



చేగుంట(తూప్రాన్): విద్యార్థులకు పరీక్ష అట్టలు అందజేస్తున్న డిష్‌రాజు

కోనాపూర్‌లో..

రామాయంపేట(మెదక్): మండలంలోని కోనా పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహబంధు ప్రతినిధులు సోమవారం నోట్‌బుక్కులు, పరీక్షల ప్యాడ్‌లు అం దజేశారు. క్లబ్ జోన్ చైర్మన్ ఐరేని రవీందర్‌గౌడ్ తన సొంత ఖర్చులతో వాటిని పంపిణీచేశారు. పాఠశాల ప్రధానోధ్యాయుడు శ్రీనివాస్, చైర్మన్ దీప్‌చంద్, ఉపాధ్యాయులు శివరాజయ్య, అబ్దుల్ రశీద్, భగవాన్‌దాస్, దేవేందర్ పాల్గొన్నారు.

మున్సిపల్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి

సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు



కరపత్రం విడుదల చేసిన కార్మికులు

నర్సాపూర్ రూరల్: మున్సిపల్ సిబ్బందిని పర్మినెం ట్ చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు డిమాండ్ చేశారు. 16న జరిగే దేశవ్యాప్త సమ్మెకు సంబంధించిన కరపత్రాన్ని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్, సీఐటీ యూ ఆధ్వర్యంలో సోమవారం నర్సాపూర్ మున్సి పల్ ఆవరణలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరి స్తున్న రైతు, కార్మిక విధానాలకు వ్యతిరేకంగా 16న దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ బంద్ నిర్వహించను న్నట్టు చెప్పారు. సమ్మెలో మున్సిపల్ ఉద్యోగ, కా ర్మికులు పాల్గొంటారన్నారు. కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ విధానం రద్దుచేయాలని, పారిశుద్ధ్య నిర్వ హణ ప్రైవేటీకరణ ప్రయత్నాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వాలన్నారు. కార్యక్రమం లో మున్సిపల్ కార్మికులు రాములు, శంకర్, సంగీత, అశోక్, అనిత తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత

చిన్నశంకరంపేట(మెదక్): రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స కోసం ఆర్థిక సహాయం అర్థిం చిన కటికే ప్రభాకర్ కుటుంబ సభ్యులకు స్థానిక వైద్యుడు శ్రీధర్ రూ.20 వేలు అందజేసి ఆదుకు న్నారు. ఆదివారం ప్రభాకర్ సోదరుడు శాంతరా మ్‌కు ఆయన ఆ నగదును యువజన సంఘం నాయకుడు నరేష్‌గౌడ ద్వారా అందజేశారు.

ఆర్థిక సాయం..

కొల్చారం(నర్సాపూర్): రంగంపేట గ్రామానికి చెం దిన గోపిగారి శ్రీనివాస్ గౌడ్ ఇటీవల ప్రమాదానికి గురై మరణించాడు. అతడి తండ్రి ఈశ్వరయ్య కూడా అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఆదివా రం మరణించాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లేశ్‌గౌడ్, ఇతర నాయ కులు ఆ కుటుంబాన్ని సోమవారం పరామర్శిం చారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి సమకూర్చిన ఆర్థిక సహాయాన్ని వారు అంద జేశారు. పార్టీ ప్రధాన కార్యదర్శి మహేశ్వర్ రెడ్డి, మండల అధ్యక్షుడు కృష్ణ, నాయకులు శేఖర్, వెంకట్ గౌడ్, బాలరాజ్, అంజయ్య గౌడ్ పాల్గొన్నారు.

స్థల వివాదం.. ఉద్రిక్తత



వివరాలు తెలుసుకుంటున్న సీఐ, ఎస్ఐలు

రామాయంపేట (మెదక్): ప్రధాన రహదారి పక్కనే ఉన్న ఓ మతానికి చెందిన స్థలం విషయమై రెండు వర్గాల మధ్య సోమవారం వివాదం నెలకొంది. పోలీసులు పూర్తి స్థాయిలో సర్వే నిర్వహించేవరకు పనులు చేపట్టవద్దని సీఐ వెంకటేశ్ సూచించారు. ఆ స్థలంలో తాము ఏళ్ల తరబడి నివాసం ఉంటున్నామ ని, కోర్టుస్టే కూడా ఉందని దుకాణాలు ఏర్పాటు చేసుకున్న వారు సీఐకి తెలిపారు. సహనం పాటిం చాలని సీఐ రెండు వర్గాల వారికి నచ్చచెప్పారు. ఆయన వెంట ఎస్ఐ రంజిత్ ఉన్నారు.

ఎస్సీ వర్గీకరణ హామీ నెరవేర్చాలి

ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు ప్రభాకర్

మెదక్ కలెక్టరేట్: నరేంద్ర మోదీ మాదిగలకు ఇ చ్చిన ఎస్సీ వర్గీకరణ హామీని నెరవేర్చాలని ఎమ్మా ర్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు పుర్ర ప్రభాకర్ డిమాండ్ చేశారు. సోమవారం హవేళిఘణాపూర్‌లో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చించి సుప్రీంకోర్టులో మాదిగలకు అనుకూలం గా తీర్పునిచ్చి న్యాయం చేయాలని కోరనున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల భూములకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టా హక్కులను కల్పిం చాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు ఎర్రొల్ల సంజీవులు మాదిగ, ఎర్ర లింగం, గుడ్డి కృష్ణ, జిల్లా నాయకులు బాలసాయి, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ ముమ్మరంగా నర్సరీ పనులు



చిలప్‌చెడ్(నర్సాపూర్): గ్రామంలో నర్సరీ పనులు ముమ్మరం చేశామని, వానాకాలం వచ్చేసరికి మొక్కలు సిద్ధమయ్యేలా చర్యలు చేపట్టామని పం చాయతీ కార్యదర్శి తిరుపతి చెప్పారు. సోమవారం మండల పరిధిలోని చిట్కుల్ గ్రామంలోని నర్స రీలోని మొక్కలను పరిశీలించారు. 2024–25 సంవ త్సరానికి సంబంధించి 15 వేల మొక్కలు పెంచు తున్నామని, అందులో పలు రకాల పూలు, పళ్ల మొక్కలు పెంచుతున్నామన్నారు.

◆ మున్సిపల్ చైర్మన్‌కు శుభాకాంక్షలు

నర్సాపూర్: నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్‌గా ఇటీ వల ఎన్నికైన అశోక్‌గౌడ్‌ను ఆయా కుల, ఉద్యోగ సంఘాలతో పాటు కాలనీల వాసులు సన్మానిం చారు. సోమవారం గోకుల్‌నగర్ వాసులు శ్రీశైలం యాదవ్, భిక్షపతిగౌడ్, శ్రీనివాస్, శంకర్, రాములు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

◆ 'గావ్ ఛలో' విజయవంతం చేయాలి

పెద్దశంకరంపేట(మెదక్): గావ్ ఛలో అభియాన్(ప ల్లెకు పోదాం అభియాన్) కార్యక్రమాన్ని విజయవం తం చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు కోణం విఠల్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో బూత్‌కమిటీ, గ్రామ కమిటీల అధ్యక్షులతో గావ్ ఛలో అభియాన్ వర్క్‌షాప్‌పై సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్‌పై బీజేపీ జెండా ఎగురవేసేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో శ్రావణ్, కృష్ణ, సుధాకర్, విజయ్‌కుమార్, సుభాస్ తదితరులున్నారు.


◆ సీఐకి కాంగ్రెస్ నేతల సన్మానం

నర్సాపూర్: సీఐ రంగకృష్ణను కాంగ్రెస్ నాయకులు సోమవారం కలిసి సన్మానించారు. డీసీసీ తాత్కా లిక అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, బ్లాక్ అధ్యక్షుడు రిజ్వాన్‌లతో పాటు పలువురు పార్టీ నాయకులు మల్లేశ్, శ్రీనివాస్‌గుప్తా, అశోక్, ఉదయ్‌కుమార్ తది తరులు సీఐని శాలువాతో సన్మానించారు.

◆ పీహెచ్‌సీ తనిఖీ

శివ్వంపేట(నర్సాపూర్): కుష్ఠువ్యాధిగ్రస్తులకు సం బంధించిన వివరాలను సమగ్రంగా సేకరించాలని డిప్యూటీ పారామెడికల్ అధికారి రాములు ఆదేశిం చారు. సోమవారం పీహెచ్‌సీని ఆయన తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ కుష్ఠు వ్యాధిగ్రస్తు లను గుర్తించేందుకు గ్రామాల్లో ఇంటింటా సర్వే జరుగుతోందని, వివరాలు నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యురాలు సంధ్య, సిబ్బంది దిగంబర్ తదితరులు ఉన్నారు.

◆ కాంగ్రెస్‌లోకి చేరికలు



మనోహరాబాద్(తూప్రాన్): బీఆర్ఎస్ మండల నాయకులు రాగం శ్రీనివాస్ సోమవారం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మల్లా రెడ్డి, మాజీ సర్పంచ్ నగేశ్, నాయకులు యాదగిరి, నవీన్, చందు, ధన్‌రాజు పాల్గొన్నారు.

◆ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు

మెదక్ కలెక్టరేట్: జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ విద్యార్థులు స్కాలర్‌షిప్‌ల కోసం వెంటనే దరఖా స్తులు చేసుకోవాలని జిల్లా ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి అధికారి విజయలక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గడువును మార్చి 31వరకు పెంచారని, విద్యార్థులు వెంటనే ఆన్‌లైన్ ద్వారా ప్రభుత్వ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

◆ మాల మహానాడు అధ్యక్షుడుగా గోపాల్

చిన్నశంకరంపేట(మెదక్): మాల మహానాడు మం డల అధ్యక్షుడుగా జంగరాయి గ్రామానికి చెందిన గడ్డం గోపాల్‌ను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు నంది సురేశ్ తెలిపారు. కార్యక్రమంలో స్వామి, ధనరాజ్, నాగరాజు తదతరులు పాల్గొన్నారు.

◆ అద్వానీకి భారతరత్న ఇవ్వడం హర్షణీయం

శివ్వంపేట(నర్సాపూర్): సీనియర్ రాజకీయ నేత లాల్ కృష్ణ అద్వానీకి భారతరత్న ఇవ్వడం హర్షణీ యమని ప్రసాద్ చారిటబుల్ ట్రస్ వ్యవస్థాపక అధ్యక్షుడు శివకుమార్‌గౌడ్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ భారత రాజకీయ భీష్ముడు అద్వానీకి అత్యున్నత పురస్కారం కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం ఆయనకు ఇచ్చిన గౌరవమన్నారు.